## స్త్రీలు పురుషులకు సహకారులుగా సృష్టించబడ్డారా?

**అవును, కాని నువ్వనుకున్నట్లు బహుశ అది కాకపోవచ్చు!**
**(ఆదికాండము 2:20) చెబుతుంది:**

**Key Term**
עֵזֶר *ezer*

"దేవుడైన యెహోవా, నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు.
వానికి సాటియైన సహాయము వానికొరకు చేయుదుననుకొనెను"

**కాబట్టి ' సాటియైన' మరియు 'సహాయము' అనే పదాలకు అర్థమేమిటి?**
సహాయము అనే ఈ పదము "ఎజర్" అనే హీబ్రూ పదము నుండి వచ్చినది. ఈ "ఎజర్"అనే పదము 21 సార్లు పాతనిబంధనలో ప్రయోగించిబడింది. ఇప్పుడొక ముఖ్యమైన ప్రశ్న......

## బైబిలులో ప్రాధమికంగా సహాయపడే వ్యక్తి ఎవరు?
## చాలావరకు ఈ "ఎజర్"అనే పదము ఎవరికి ఎక్కువ మార్లు వాడబడింది?

**21లో 16సార్లు ఈ "ఎజర్" అనే పదము దేవునికి ఆపాదించబడింది.**
శత్రువు నుండి మరణమునుండి మనకు సహాయం చేయువాడు దేవుడే. దేవుడు తన మహోన్నత బలమును సైనికశక్తిని బలహీనులైన తన ప్రియుల (మోషే, దావీదు, ఇశ్రాయేలీయులు) ద్వారా కనపరిచేవాడుగా వున్నాడు. 16 సార్లు దేవుడే (ఎజర్) సహాయకుడుగా పేర్కొనబడినాడు. ఇశ్రాయేలీయులకు సైనిక సంరక్షణ బలము అవసరమైనప్పుడు 3 సార్లు ఈ పదము వాడబడింది. 2 సార్లు స్త్రీని గూర్చి ఆదికాండము 2వ అధ్యాయములో వాడబడింది. పాతనిబంధనలో చెప్పబడిన వాక్యభాగాలన్నిటిని ఈ క్రింది గమనించండి. హెబ్రీ ప్రేక్షకులు ఎజర్ అనే పదము విన్నప్పుడు "రక్షణ దుర్గము" లేక బలహీనుల కొరకు "సహాయమునకై పంపబడిన శక్తి" అనే విషయాలను జ్ఞాపకము చేసుకుంటారు.

## ఎజర్ = బలము

ఎజర్ అనే ఈ పదము జీవనవిధి నిర్వహణ లేదా సహాయకస్తితిని గూర్చిన సందర్భాలలో వాడబడలేదని స్పష్టముగా తెలియచ్చుది. నీవు లెక్కల హోం వర్క్ చేస్తున్నప్పుడు అది నీకు అర్థము కాకపోతే